చదువు

■ e-mail: edc@eenadu.in

10

హైదరాబాద్

మంగళవారం ఫిబ్రవరి 13, 2024 ఈనాడు

ఎంఎల్‌టీ డిగ్రీ తర్వాత ఏ కోర్సు మేలు?

బీఎస్సీ (మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ) ఫైనల్ ఇయర్ చేస్తున్నాను. ఎమ్మెస్సీ ఏ సబ్జెక్టులతో చదివితే ఉద్యోగావకాశాలు బాగుంటాయి? - సాయి

■ బీఎస్సీ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ (ఎంఎల్‌టీ) చదివిన తరువాత మాస్టర్స్ ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ కోర్సు చదివితే మంచి భవిష్యత్తు ఉంటుంది. పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో క్లినికల్ బయోకెమిస్ట్రీ, మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీ, అనస్థీషియా అండ్ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ, క్లినికల్ బయాలజీ, టాక్సికాలజీ, ఇమ్యునాలజీ, హెమటాలజీ, పాథాలజీ, సైటాలజీ, ఫోరెన్సిక్ సైన్స్ లాంటి సబ్జెక్టులతో ఎమ్మెస్సీ చేస్తే మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. కొన్ని యూనివర్సిటీలు బీఎస్సీ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ చదివినవారికి సంప్రదాయ కోర్సులైన బయోకెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, బయో టెక్నాలజీ లాంటి వాటిలోనూ ప్రవేశాలు కల్పిస్తున్నాయి. మీకు మేనేజ్‌మెంట్/ అడ్మినిస్ట్రేషన్‌పై ఆసక్తి ఉంటే ఎంబీఏ (హెల్త్‌కేర్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్) కోర్సు గురించి కూడా ఆలోచించండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఇప్పుడు టెక్నాలజీ తాకని రంగం అంటూ ఏదైనా ఉందా? లేదు! అన్నిటా అంతటా తానై దినదినాభివృద్ధి చెందుతోంది. వివిధ రంగాల్లో సమూల మార్పులకు కారణమవుతోంది. ఇదేవిధంగా విద్యారంగంలోనూ అభివృద్ధికి దోహదం చేసే మార్పులు, విధానాలకు ఇది నాంది పలుకుతోంది. అందుకే ప్రస్తుతం టెక్నాలజీ ఎన్‌హాన్స్‌డ్ లెర్నింగ్ (టీఈఎల్) ఒక ముఖ్యమైన విద్యావిధానంగా రూపుదిద్దుకుంటోంది. అసలు ఇది ఏంటో, ఎందుకు ముఖ్యమైనదో, విద్యార్థులు ఏ విధంగా ఉపయోగించుకోవాలో, ఈ క్రమంలో ఎలా జాగ్రత్తగా ఉండాలో మనమూ చూద్దామా!

టెక్నాలజీతో.. నేర్చుకుందాం!

ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ దాదాపు అన్ని రంగాలనూ ప్రభావితం చేస్తోంది, ఇందులో విద్యారంగం ముఖ్యమైనది. నిరంతరం మార్పులు జరుగుతుండే సమాజంలో, పరిజ్ఞానం వేగంగా పరిణతి చెందుతున్న తరుణంలో టెక్నాలజీ అవసరం అవుతోంది. ఒక విద్యార్థి నేర్చుకునే విధానాన్ని మెరుగు చేసే ఏ టెక్ విధానాన్ని అయినా సరే టీఈఎల్‌గా అభివర్ణిస్తున్నారు. ఇందులో అనలాగ్, డిజిటల్ విధానాలు ఉంటున్నాయి. అయితే విద్యారంగాన్ని అధికంగా డిజిటల్ టెక్నాలజీ ప్రభావితం చేస్తున్నట్లుగా నిపుణులు చెబుతున్నారు.

▲ విద్యార్థులు మరింత సమర్థంగా నేర్చుకోవడానికి టెక్నాలజీని ఉపయోగించడమే టెక్నాలజీ ఎన్‌హాన్స్‌డ్ లెర్నింగ్. రోజురోజుకు మెరుగవుతున్న ఏఐ ఆధునికతతో విద్యార్థుల చదువు తీరులో ప్రస్తుతం అనేక మార్పులు వచ్చాయి. ఇవి మెరుగైన విద్యాబోధనకు దోహదం చేస్తాయి. ఈ మధ్య అధికంగా వినియోగంలోకి వచ్చిన ఎడ్యుకేషన్ యాప్స్‌ను కూడా దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు.

▲ కరోనా మహమ్మారి వచ్చిపోయిన తర్వాత జరిగిన చాలా మార్పుల్లో ఈ-లెర్నింగ్ ప్రధానమైనది. దీని ద్వారా విద్య మరింత ఎక్కువమందికి చేరువ కావడమే కాకుండా వారికి విభిన్నమైన అవకాశాలను అందిస్తోంది.

ఎందుకీ ప్రాముఖ్యం?

కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌ల రాకతో విద్యార్థులు పాఠాలు నేర్చుకునే తీరు మారిపోయింది. వీటి సాయంతో విద్యార్థులు మరిన్ని కొత్త నైపుణ్యాలను సులభంగా నేర్చుకోవచ్చు. ఇంకా..

- విద్యార్థులు సంప్రదాయ పద్ధతిని దాటి నేర్చుకునే అవకాశం ఉంటుంది. రిమోట్, హైబ్రిడ్ లెర్నింగ్‌కు ప్రాధాన్యం పెరగడం కూడా ఒక కారణం.
- విద్యార్థులు వారి స్థాయికి తగిన విధంగా నేర్చుకోవచ్చు. అందరితోపాటు పరుగులు పెట్టాల్సిన అవసరం లేదు. బట్టీ పట్టకుండా అర్థమయ్యేలా చదువుకోవచ్చు.
- ఏ విద్యార్థి అయినా, ఎక్కడి నుంచైనా నేర్చుకునేందుకు వీలుంటుంది.
- సబ్జెక్టులోని థియరిటికల్, ప్రాక్టికల్ విషయాలను, ఫార్ములాలను సులువుగా గ్రహించవచ్చు.
- విద్యా సంబంధిత మెటీరియల్ వేగంగా, సులభంగా ఒకరితో ఒకరు పంచుకోవచ్చు. అధిక స్థాయిలో వనరులు అందుబాటులో ఉంటాయి.
- డిజిటల్ బుక్స్, ఇతర కంటెంట్‌ను వినియోగించుకోవచ్చు. కేవలం సంప్రదాయ పాఠ్యపుస్తకాలపైనే ఆధారపడాల్సిన అవసరం ఉండదు.
- విద్యాసంస్థలు ఏవి ఎక్కడ ఉన్నా వాటి మధ్య నాలెడ్జ్ షేరింగ్, సంబంధాలు ఉంటాయి.
- సమాచారం, గణాంకాలు ఎప్పటికప్పుడు తాజాగా ఉంచవచ్చు. పాత డేటాను ఎప్పుడోగానీ మార్చేందుకు వీల్లేకుండా ఉండదు.
- అన్నింటికంటే మించి ప్రస్తుత పరిస్థితుల్లో టెక్నాలజీపై అవగాహన అందరికీ తప్పనిసరి అయిపోయింది. ఇటువంటి సమయంలో విద్యాభ్యాసం సమయం నుంచే కనీస స్థాయిలో ఉపయోగించడం నేర్చుకోవడం మంచిది అనే భావనలో విద్యార్థులు ఉంటున్నారు.
- మిగతా ప్రపంచంలో ఏం జరుగుతుందో, ఎలా జరుగుతుందో తెలుసుకునే వీలు కలుగుతుంది.

ఉదాహరణలు పరిశీలిస్తే..

1. **ఈ-బుక్స్:** డిజిటల్ బుక్స్ సాధారణ పుస్తకాలతో ఉండే ఇబ్బందులను అధిగమించేలా చేస్తాయి. ఎంత కంటెంట్ అయినా చోటు ఉండటంతోపాటు దాన్ని ఎప్పుడు కావాలంటే అప్పుడు అప్‌డేట్ చేసుకునే వీలు ఉంటుంది.
2. **స్మార్ట్‌ఫోన్స్, కంప్యూటర్స్, ట్యాబ్లెట్స్:** ఒకప్పుడు కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లకు తరగతి గదిలో ప్రవేశం ఉండేది కాదు. కానీ ప్రస్తుతం ఇంటరాక్టివ్ లెర్నింగ్‌కు ఇవి ప్రధానమైన సాధనాలుగా మారిపోయాయి.
3. **ఆన్‌లైన్ కోర్సులు:** సంప్రదాయ డిగ్రీల్లో నేర్చుకోలేని అంశాలను ఆన్‌లైన్ కోర్సుల ద్వారా అభ్యసించే అవకాశం ఉంది. ఇవి అధిక శాతం ఉచితంగా లభించడంతోపాటు వీటిలోని కంటెంట్‌ను విస్తృతంగా ఉపయోగించుకునే వీలుంటుంది.
4. **ఇంటరాక్టివ్ గ్రూప్స్:** చాలా విద్యాసంస్థల్లో ఇంటరాక్టివ్ గ్రూప్స్ ఉంటున్నాయి. ఇవి విద్యాసంస్థతో ఎక్కడ నుంచైనా కాంటాక్ట్‌లో ఉండేందుకు దోహదపడతాయి. ఇలా ఉండటం వల్ల విద్యార్థులు డిజిటల్‌గా విస్తృతంగా నేర్చుకోగలరు.

ప్రస్తుతం ఉపయోగిస్తున్న టెక్నాలజీ టూల్స్‌లో ఏం ఉన్నాయనేది చూస్తే..

- ఇన్ఫర్మేషన్ ఎక్స్ఛేంజ్ ప్లాట్‌ఫామ్స్
- స్టూడెంట్, టీచర్ కొలాబరేషన్ కోసం డిజిటల్ ప్లాట్‌ఫామ్స్
- డిజిటల్ నోట్‌బుక్స్
- ఇంటరాక్టివ్ డిజిటల్ వైట్‌బోర్డ్స్
- వీడియో కాన్ఫరెన్సుల ద్వారా తరగతులు
- ఆడియో, పాడ్‌కాస్ట్
- క్విశ్చనేర్స్.. ప్రధానంగా ఉంటున్నాయి.

అప్రమత్తంగా...: అయితే టెక్నాలజీ ఎంత మేలు చేస్తున్నప్పటికీ దీనితో కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండటం తప్పనిసరి. ప్రతివిషయానికీ అంతర్జాలం, పరికరాల మీద ఆధారపడటం వల్ల ఇవి విద్యార్థుల సమస్యా పరిష్కార నైపుణ్యాలను దెబ్బతీయగలవు. అలాగే ఒంటరితనానికి గురికావడం, అధిక ధరలను చెల్లించి గ్యాడ్జెట్లను కొనుగోలు చేయలేక ఒత్తిడికి లోనుకావడం, మాటిమాటికీ ఫోకస్ కోల్పోవడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. వీటి బారిన పడకుండా జాగ్రత్తలు వహిస్తూ చదువుకుంటే.. 'టెక్నాలజీ ఎన్‌హాన్స్‌డ్ లెర్నింగ్' చక్కని ఫలితాలను ఇవ్వగలదు!

విద్యార్థులకు..

ఆసక్తితో నేర్చుకోవడం ఎప్పుడూ మంచి ఫలితాలనే ఇస్తుంది. స్టూడెంట్ ఎంగేజ్‌మెంట్ విద్యార్థుల ప్రదర్శనను మెరుగు చేస్తుంది. వారి డీమోటివేషన్‌కు ఇది విరుగుడు వంటిది. టీఈఎల్‌తో ఈ ఎంగేజ్‌మెంట్‌ను మరింత పెంచవచ్చు. మొదట్లో గ్యాడ్జెట్స్‌ను విద్యార్థులు నేర్చుకునే ప్రక్రియకు అవరోధంగా భావించేవారు. అయితే ప్రస్తుతం ఆ తీరు మారింది. అయినప్పటికే విచక్షణతో కూడిన వినియోగం మాత్రమే విద్యార్థుల వ్యక్తిగత ఎదుగుదలకు ఉపయోగపడుతుందనే విషయాన్ని గమనించాలి.

● చాలావరకూ తరగతి గదులు, ఉద్యోగాలు పూర్తిస్థాయిలో టెక్ సంబంధితమైనవిగా మారిపోయాయి. కొత్త టెక్నిక్స్‌ను నేర్చుకోవడంలోనూ స్టడీ ప్లాన్స్‌ను విజయవంతంగా అమలు చేయడంలోనూ విద్యార్థులు మెరుగైన ప్రదర్శన కనపరిచేలా చేయడంలోనూ టెక్నాలజీ టూల్స్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.

జ్ఞాపక శక్తి పెంచుకోవడం సాధ్యమే!

'కొంతమంది విద్యార్థులు ఒక్కసారి చదివినా సరే భలే గుర్తుపెట్టుకుంటారు. అసలు జ్ఞాపకశక్తి బాగుంటే చాలు.. పాఠాలన్నీ చక్కగా గుర్తుంటాయి' అని భావిస్తుంటారు చాలామంది. అయితే చదివినవాటిని మర్చిపోకుండా ఉండాలంటే ఒక్క జ్ఞాపకశక్తి మాత్రమే సరిపోదు. ఇతర అంశాలూ తోడ్పడతాయి.

ముఖ్యాంశాలు, వాస్తవ, విధానపరమైన వివరాలు.. వీటి సహాయంతో విషయాన్ని అర్థంచేసుకోవాలి. ఇటుకలతో నిర్మాణం పూర్తయినట్టుగా ఈ వివరాలన్నింటినీ అనుసంధానించుకుంటే.. ప్రధానాంశం ఒక రూపాన్ని సంతరించుకుంటుంది.

◆ సంక్షిప్తంగా, విడిగా చిన్న భాగాలుగా ఉన్న సమాచారాన్ని సేకరించుకుని చదవడం అలవాటు చేసుకోవాలి. అలాగే అందుబాటులో ఉన్న సమాచారాన్ని అలాగే గుర్తుంచుకోవాలని ప్రయత్నించకూడదు. ఎవరికివారు కొన్ని ప్రశ్నలు వేసుకుంటూ సమాధానాలను రాబట్టుకుంటూ నేర్చుకోవాలి. ఇలా చేయడం వల్ల విషయం బాగా అర్థమవుతుంది. అంతే కాదు.. ఎక్కువ కాలంపాటు గుర్తుంటుంది కూడా. పరీక్షల్లో ప్రశ్నలను ఎన్ని రకాలుగా అడిగినా తికమక పడకుండా సమాధానాలు రాయగలుగుతారు.

◆ చదివినదాన్ని కొన్ని వారాలు లేదా నెలల విరామంలో పునశ్చరణ చేసుకోవాలి.

◆ అప్పుడప్పుడూ బలాలు, బలహీనతలనూ సమీక్షించుకోవాలి. అలాంటప్పుడు ఏయే అంశాల్లో వెనకబడి ఉన్నారో స్పష్టంగా తెలుస్తుంది. అప్పుడు వాటికి ఎక్కువ సమయాన్ని కేటాయించుకుని మెరుగుపరుచుకోవచ్చు.

◆ 'ఎన్నిసార్లు చదివినా గుర్తుండవు.. ఎప్పటికప్పుడు మర్చిపోతూనే ఉంటాను' అని బాధపడటం వల్ల ఎలాంటి ప్రయోజనమూ ఉండదు. తరచూ ప్రతికూల ఆలోచనలు చేయడం వల్ల ఫలితాలూ అలాగే వస్తాయి. కాబట్టి వాటిని దరిదాపుల్లోకి రానీయకుండా జాగ్రత్తపడాలి. ముందుగా మీ మీద మీరు నమ్మకాన్ని పెంచుకోవాలి. ఆత్మవిశ్వాసంతో చేసే పనులు స్ఫూర్తిని నింపుతాయి. దాన్ని అందిపుచ్చుకుంటే సమర్థంగా చదవగలుగుతారు. అలా నేర్చుకున్నదాన్ని అంత త్వరగా మర్చిపోలేరు కూడా.

మూడు పద్ధతుల్లో...

నేర్చుకునే విధానంలో సాధారణంగా విజువల్, ఆడిటరీ, కైనేస్తటిక్ అనే మూడు పద్ధతులు ఉంటాయి.

విజువల్: ఈ పద్ధతిలో గ్రాఫ్‌లు, పవర్‌పాయింట్లు, ఇలస్ట్రేషన్లు, వీడియోలు, బొమ్మల ఆధారంగా నేర్చుకోవచ్చు. ఇవి కంటికి ఎదురుగా కనిపిస్తాయి కాబట్టి త్వరగా మర్చిపోలేరు.

ఆడిటరీ: దీంట్లో బృంద చర్చలు, ఓరల్ ప్రజంటేషన్లు, పాడ్‌కాస్ట్‌లు, ఆడియోలు.. లాంటివి ఉంటాయి.

కైనేస్తటిక్: నోట్ టేకింగ్, సమావేశాలకు హాజరుకావడం, రోల్-ప్లేయింగ్.. ఇవన్నీ ఈ పద్ధతిలో ఉంటాయి.

అయితే చదువులో బాగా రాణించేవాళ్లు పాటించే విధానాన్ని పరిశీలించి.. మిగతా వాళ్లూ దాన్నే అనుసరించాలని అనుకోకూడదు. ఎవరికి అనువైన పద్ధతిని వాళ్లు ఎంచుకుని అనుసరిస్తే ప్రయోజనం ఉంటుంది.

గుర్తుంచుకోవాల్సిన మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే... స్వీయ సానుభూతి. ప్రతికూల ఆలోచనల మాదిరిగానే ఇది కూడా అభివృద్ధికి అడ్డుపడుతుంది. 'అధ్యాపకుల కొరతతో అర్థమైనట్టు చెప్పేవాళ్లు లేరు, సరైన వసతి సదుపాయాలు, ప్రోత్సహించేవాళ్లు లేకపోవడంతో వెనకబడిపోయాను...' ఇలా మీపైన మీరే సానుభూతిని పెంచుకుంటే.. ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేరు. మరో విషయం- పరిస్థితులన్నీ అనుకూలంగా ఉంటే ఎవరైనా అద్భుతాలు సాధించగలుగుతారు. ఎన్నో అవాంతరాలు ఎదురైనా.. తట్టుకుని నిలబడినప్పుడే పదిమందిలోనూ ప్రత్యేకంగా నిలవగలుగుతారు!

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

కస్టమర్ సపోర్ట్ మేనేజ్‌మెంట్

సంస్థ: ట్రయ్‌లుక్స్ టెక్నాలజీస్ ప్రై. లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.3,000-5,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: అడ్వాన్స్‌డ్ ఎక్సెల్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/ a6162f

మార్కెటింగ్

సంస్థ: వర్చువల్ ఆర్కేడ్
స్టైపెండ్: వారానికి రూ.600
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: మార్కెటింగ్ క్యాంపెయిన్ మేనేజ్‌మెంట్, లీడ్ జనరేషన్ టెక్నిక్స్, టైమ్ మేనేజ్‌మెంట్ అండ్ రిపోర్టింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/4cf4c8

ఆండ్రాయిడ్ యాప్ డెవలప్‌మెంట్

సంస్థ: ఈస్ట్‌కామర్స్ మార్కెట్‌ప్లేస్ ఎల్ఎల్‌సీ
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: ఆండ్రాయిడ్, కాట్లిన్, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/3f5a16

మోషన్ గ్రాఫిక్స్

సంస్థ: బ్రేక్ ద కోడ్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఫ్లాష్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, యానిమేషన్, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/631038

శ్రీ జెనెసిస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్

1. సోషల్ మీడియా మార్కెటింగ్

స్టైపెండ్: నెలకు రూ.4,500
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ రాయడం, డిజిటల్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, లింక్డ్‌ఇన్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/21c966

2.డిజిటల్ మీడియా మార్కెటింగ్

స్టైపెండ్: నెలకు రూ.4,500
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ రాయడం, డిజిటల్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, లింక్డ్‌ఇన్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/3d9177

డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్

సంస్థ: యోగా స్పిరిట్ స్టూడియోస్ (అడిలైడ్, ఆస్ట్రేలియా)
స్టైపెండ్: నెలకు రూ.5,000-6,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: డిజిటల్ అడ్వర్టైజింగ్, డిజిటల్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఫేస్‌బుక్ యాడ్స్, గూగుల్ యాడ్‌వర్డ్స్, గూగుల్ అనలిటిక్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/e2f33a

మాన్యువల్ టెస్టింగ్

సంస్థ: గిగ్‌డె గ్లోబల్ సొల్యూషన్స్ ప్రై. లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.7,000-10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: సిస్టమ్స్ అనాలిసిస్, టెస్ట్ స్క్రిప్ట్ ఎగ్జిక్యూషన్, ఇష్యూ రిపోర్టింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/9de909

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి ఉద్యోగార్థులకూ, విద్యార్థులకూ ఎన్నో సందేహాలూ, ప్రశ్నలూ సహజం. వాటిని పోస్ట్ ద్వారా కానీ ఈ-మెయిల్ ద్వారా కానీ మాకు పంపండి. నిపుణులు Q & A కాలమ్‌లో సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా:
చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512
ఈ-మెయిల్: edc@eenadu.in

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

ఇస్రోలో సాంకేతిక పోస్టులు

బెంగళూరులోని ఇస్రో, యూఆర్ రావు శాటిలైట్ సెంటర్, ఇస్రో టెలిమెట్రీ ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్- 224 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
● సైంటిస్ట్/ ఇంజినీర్-ఎస్సీ: 05 ● టెక్నికల్ అసిస్టెంట్: 55 ● సైంటిఫిక్ అసిస్టెంట్: 06 ● లైబ్రరీ అసిస్టెంట్: 01 ● టెక్నీషియన్-బి/ డ్రాఫ్ట్స్‌మ్యాన్-బి: 142 ● ఫైర్‌మ్యాన్-ఎ: 03 ● కుక్: 04 ● లైట్ వెహికల్ డ్రైవర్ 'ఎ' అండ్ హెవీ వెహికల్ డ్రైవర్ 'ఎ': 08
విభాగాలు: మెకట్రానిక్స్, మెటీరియల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, ఎలక్ట్రికల్/ ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ప్లంబర్, టర్నర్, కార్పెంటర్, వెల్డర్.
అర్హత: పోస్టును అనుసరించి 10వ తరగతి, 12వ తరగతి, సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీఈ, డ్రైవింగ్ లైసెన్స్, పని అనుభవం.
ఎంపిక: రాత పరీక్ష/ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 01-03-2024.
వెబ్‌సైట్: https://www.isro.gov.in/

రాజమహేంద్రవరం జోన్‌లో..

రాజమహేంద్రవరంలోని రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, జోన్-2 కార్యాలయం 4 ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ, బీపీఈడీ.
వయసు: 42 ఏళ్లు మించకూడదు.

ఫార్మసిస్ట్ పోస్టులు

రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, జోన్-2 కార్యాలయం 4 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డీఫార్మసీ లేదా బీఫార్మసీ.
వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.
ఈ రెండు రకాల పోస్టులకూ..
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను రాజమహేంద్రవరంలోని రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, జోన్-2 కార్యాలయం చిరునామాకు పంపించాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 20-02-2024.
వెబ్‌సైట్: https://eastgodavari.ap.gov.in/

నోటిఫికేషన్స్

ఏపీలో అనలిస్ట్ కొలువులు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో 18 అనలిస్ట్ గ్రేడ్-2 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: బ్యాచిలర్స్ డిగ్రీ (కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ బయాలజీ/ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్).
వయసు: 01/07/2024 నాటికి 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.370. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.250.
ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు: 19/03/2024 నుంచి 08/04/2024 వరకు.
వెబ్‌సైట్: https://psc.ap.gov.in/

అసిస్టెంట్ డైరెక్టర్‌లు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏపీ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ సర్వీసులో 7 అసిస్టెంట్ డైరెక్టర్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: బీఆర్క్ లేదా బీటెక్, బీటెక్ (సివిల్) లేదా బీప్లానింగ్/ బీటెక్ (ప్లానింగ్) లేదా ఎంఏ (జాగ్రఫీ), పీజీ లేదా టౌన్ ప్లానింగ్‌లో డిప్లొమా.
వయసు: 01/07/2024 నాటికి 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.370. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.250.
ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు: 21/03/2024 నుంచి 10/04/2024 వరకు.
వెబ్‌సైట్: https://psc.ap.gov.in/

అర్హత పరీక్ష

ఏపీ సెట్-2024

అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కళాశాలల లెక్చరర్ పోస్టులకు అర్హత సాధించేందుకు ఏపీ సెట్ నిర్వహిస్తున్నారు. ఈ పరీక్ష నిర్వహణ బాధ్యతను ఏయూ చూస్తోంది. జనరల్ స్టడీస్, 30 సబ్జెక్టుల్లో పరీక్ష నిర్వహిస్తారు.
అర్హత: కనీసం 55% మార్కులతో సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ.
వయసు: గరిష్ఠ పరిమితి లేదు.
పరీక్ష రుసుము: జనరల్/ ఈడబ్ల్యూఎస్ కేటగిరీకి రూ.1200. బీసీ కేటగిరీకి రూ.1000. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులకు రూ.700.
ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: 14-02-2024
దరఖాస్తుకు చివరి తేదీ:06-03-2024
పరీక్ష తేదీ: 28-04-2024
వెబ్‌సైట్: https://apset.net.in/home.aspx

వాక్ - ఇన్

బోధనాసుపత్రుల్లో ..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో రెగ్యులర్ ప్రాతిపదికన 12 రేడియేషన్ సేఫ్టీ ఆఫీసర్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఎమ్మెస్సీ (ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్), డిప్లొమా (రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్), రేడియోలాజికల్ సేఫ్టీ ఆఫీసర్ సర్టిఫికెట్.
వయసు: 42 ఏళ్లు మించకూడదు. **ఎంపిక:** విద్యార్హత మార్కులు, పని అనుభవం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.1000 (బీసీ, ఎస్సీ, ఈడబ్ల్యూఎస్, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ.500).
వాక్ ఇన్ తేదీ: 19.02.2024.
స్థలం: డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయం, పాత జీజీహెచ్ క్యాంపస్, హనుమాన్ పేట, విజయవాడ.
వెబ్‌సైట్: https://dme.ap.nic.in/

ప్రవేశాలు

గిరిజన సంక్షేమ గురుకులాల్లో

ఎనిమిదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ప్రవేశాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (గురుకులం) ప్రకటన విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: ఇంటర్ ఎంపీసీ- 300; ఇంటర్ బైపీసీ- 300; 8వ తరగతి- 180.
అర్హత: ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరం ఏదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎనిమిదో తరగతి ప్రవేశ పరీక్షకు అర్హులు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ ప్రవేశ పరీక్షకు అర్హులు. విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్షకు మించకూడదు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 25-03-2024.
హాల్ టిక్కెట్ డౌన్‌లోడ్ ప్రారంభం: 30-03-2024.
ప్రవేశ పరీక్ష తేదీ: 07-04-2024.
వెబ్‌సైట్: https://twreiscet.apcfss.in/